హుజూరాబాద్‌టౌన్: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు

రామడుగు: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, పార్టీ శ్రేణులు

కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్

- జిల్లాలో నిరసనల వెల్లువ
- ప్రధాన రహదారులపై ధర్నా
- కరీంనగర్‌లో జీవీఆర్, గంగాధరలో సుంకె, మానకొండూర్‌లో రసమయి ఆందోళన

కార్పొరేషన్/ చొప్పదండి(రామడుగు)/ హుజూరాబాద్ టౌన్/ సైదాపూర్/ చిగురుమామిడి, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు శనివారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. నగరంలోని తెలంగాణ చౌక్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. తెలంగాణ పోరాటంలో కీలకభూమిక పోషించిన ఆడబిడ్డను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రధాని మోదీ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకే మోదీ సర్కారు ఈ దుర్మార్గానికి ఒడిగట్టిందని ధ్వజమెత్తారు. కవితకు న్యాయం జరిగేదాకా పోరాటాన్ని ఆపేదిలేదని తేల్చిచెప్పారు. లిక్కర్ కేసుపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతుండగానే ఈడీ ఎలా అరెస్ట్ చేసిందని ప్రశ్నించారు. మేయర్ వై సునీల్‌రావు మాట్లాడుతూ, సుప్రీంకోర్టులో కవితను అరెస్ట్ చేయబోమని చెప్పిన ఈడీ, కోర్టు ధిక్కారానికి పాల్పడిందని దుయ్యబట్టారు. ప్రజలు తగిన సమయంలో బీజేపీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మాజీ మేయర్ రవీందర్‌సింగ్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌ను అణచివేయాలన్న ఉద్దేశంతో కవితను అరెస్ట్ చేయించాయన్నారు. బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, అక్రమ అరెస్ట్‌లను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, కంసాల శ్రీనివాస్, నాయకులు పెండ్యాల మహేశ్, రేణుక, గుంజపడుగు హరిప్రసాద్, ఆరె రవి, చంద్రశేఖర్, దూలం సంపత్, వసంతరావు, వోడ్నాల రాజు, గంట శ్రీనివాస్, అర్స మల్లేశం, రాధ, శ్యాంసుందర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ ఉన్నారు. చొప్పదండిలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రామడుగులో ధర్నా, రాస్తారోకో చేశారు.

- చొప్పదండిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు గడ్డం చుక్కారెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, నాయకులు వినయ్, బందారపు అజయ్‌కుమార్‌గౌడ్, మేకల తిరుపతి, పిట్టల సత్యం, గుల్లేటి తిరుపతి, రామడుగులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నేత, సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, నాయకులు కలిగేటి లక్ష్మణ్, గంట్ల వెంకట్‌రెడ్డి, ఎలుకపెళ్లి లచ్చయ్య, పంజాల ప్రమీలాజగన్మోహన్‌గౌడ్, మామిడి నర్సయ్య, దాసరి రాజేందర్‌రెడ్డి, చాడ ప్రభాకర్‌రెడ్డి, నాగి శేఖర్, బండ అజయ్‌రెడ్డి, చాడ శేఖర్‌రెడ్డి, జవ్వాజి శేఖర్, బక్కచెట్టి నర్సయ్య, సైండ్లా కరుణాకర్, పాపిరెడ్డి, కనకం కనకయ్య, జూపాక మునీందర్, గునుకొండ అశోక్, ఒంటెల వెంకటరమణారెడ్డి, శనిగారపు అనిల్ కుమార్, కొడిమెల రాజేశం, గడ్డం మోహన్‌రావు, చెన్నూరు శ్రీకాంత్‌రెడ్డి, ఎండీ సోహెల్, లంక మల్లేశం, వరుణ్‌రెడ్డి శనిగారపు అర్జున్, ఆరెపల్లి ప్రశాంత్ ఉన్నారు.

- హుజూరాబాద్‌లో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాజ్‌లతో నిరసన వ్యక్తం చేసి, కరీంనగర్– వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలన్నారు. ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, ప్రజా ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీకత్తుపై అనంతరం విడుదల చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, బీఆర్ఎస్ హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ, మండలాధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సంగెం ఐలయ్య, టంగుటూరి రాజ్‌కుమార్, కల్లెపల్లి రమాదేవి, రాష్ట్ర నాయకులు వద్దినేని రవీందర్‌రావు, సంపత్‌రావు, సత్యనారాయణరావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

- సైదాపూర్ మండలకేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు చంద శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ ఓదెలు, నాయకులు కొండ గణేశ్, గొల్లపల్లి శ్రీనివాస్, పైడిమల్ల తిరుపతిగౌడ్, పోలోజు రాజు, గడ్డం శేఖర్, పైడిపల్లి రవీందర్‌గౌడ్, కొమురయ్య, మోహన్‌రావు, ఐలయ్య, ఆది రెడ్డి, సురేశ్, నరేశ్, అశోక్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

- చిగురుమామిడిలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, మండల నాయకులు పేనుకుల తిరుపతి, సర్పర్ పాషా, అనుమాండ్ల సత్యనారాయణ, గ్రామాధ్యక్షులు కత్తుల రమేశ్, పిల్లి వేణు, చామకూర సంపత్ రెడ్డి, ఎస్‌కే సిరాజ్, యాల్ల జనార్దన్ రెడ్డి, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్ సిద్ధార ప్రవీణ్, మండల కోఆప్షన్ మెంబర్ మక్బుల్ పాషా, కొత్త కైలాసం, నాగెల్లి రాజిరెడ్డి, దేశిని రాజయ్య, మహంకాళి కొమురయ్య, కిష్టారెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మధురానగర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సైదాపూర్: ధర్నా చేస్తున్న నాయకులు

కుట్రపూరితంగానే అరెస్ట్: మాజీ ఎమ్మెల్యే సుంకె

గంగాధర, మార్చి 16: ప్రధాని మోదీ, ఈడీ కూడబలుక్కొని కవితను కుట్రపూరితంగా అరెస్ట్ చేశారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. శనివారం మధురానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నల్ల జెండాలు, నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుంకె మాట్లాడుతూ, రాజకీయ కక్షతోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఒక్కరోజు ముందే కవితను అరెస్ట్ చేశారని దుయ్యబట్టారు. ఆడబిడ్డకు న్యాయం జరిగేదాకా పోరాటాన్ని ఆపబోమని తేల్చిచెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు సాగి మహిపాల్‌రావు, తూం మల్లారెడ్డి, వేముల అంజి, దూలం శంకర్‌గౌడ్, ఆకుల మధుసూదన్, లోకిని ఎల్లయ్య, మడ్లపెల్లి శ్రీనివాస్, తోట మహిపాల్, వేముల దామోదర్, ముక్కెర మల్లేశం, జోగు లక్ష్మిరాజం, వడ్నూరి ఆదిమల్లు, సామంతుల శ్రీనివాస్, పుట్కూ రవీంద్రనాథ్‌ఠాగూర్, గడ్డం స్వామి, దోమకొండ మల్లయ్య, సుంకె అనిల్, మామాడిపెల్లి అఖిల్, గంగాధర కుమార్, ద్యావ సంజీవ్, గంగాధర మోహన్, గంగాధర శ్రీకాంత్, గంగాధర నగేశ్, నరేశ్, ఆనందం ఉన్నారు.

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే.. : మాజీ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్ రూరల్, మార్చి 16: రానున్న లోక్ సభ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడబలుక్కొని లోపాయికారి ఒప్పందం ప్రకారమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయించాయని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. మానకొండూర్ మండల కేంద్రంలో శనివారం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, తెలంగాణ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్సీ కవిత త్వరలో బయటకు వస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాధ్యక్షులు గంట మహిపాల్, రావుల రమేశ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్లకు రూ.200/-
అదనపు లైన్ రూ.50/-
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'మానేరు'లో ఎడ్యుఫెయిర్

కొత్తపల్లి, మార్చి 16: కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన ఎడ్యుఫెయిర్ ఆహూతులను ఆకట్టుకున్నది. విద్యార్థులు పనికిరాని వస్తువులతో రైతులు, ట్రాఫిక్ సిబ్బందికి ఉపయోగపడే నమూనాలను రూపొందించి ప్రదర్శనకు ఉంచారు. అంతకు ముందు ఈ కార్యక్రమాన్ని మానేరు చైర్మన్ కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మేదస్సుకు పదునుపెట్టి అద్భుతమైన నమూనాలను రూపొందించారని ప్రశంసించారు. ఇక్కడ డైరెక్టర్ కడారి సునీతారెడ్డి ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 876 కేసుల పరిష్కారం

హుజూరాబాద్‌టౌన్, మార్చి16: హుజురాబాద్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కరీంనగర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పీ అలేఖ్య, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జీ స్వాతి పాల్గొని, 876 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ కే భగవాన్‌రెడ్డి, ఏజీపీ శ్రీనివాస్‌రెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు, కక్షిదారులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే కవిత అరెస్ట్

కలెక్టరేట్, మార్చి 16: మోదీ సర్కారు రాజకీయ కక్షతోనే ఈడీ ముసుగులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయించిందని మైనార్టీ మహిళానేత మహ్మద్ షాజహాన్ ఆరోపించారు. కవిత అరెస్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం కార్ఖానాగడ్డ చౌరస్తాలో మైనార్టీ మహిళలతో కలిసి ఆందోళన చేశారు. ఇందులో మహిళా నాయకులు రజియా బేగం, ఆష్షన్ సుల్తానా, చొటెమ్మ పాల్గొన్నారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

వీణవంక, మార్చి 16: బేతిగల్ గ్రామంలో పోచమ్మ గుడి పునర్ నిర్మాణం కోసం శనివారం అర్చకులు నరసింహాచారి, సాగర్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మండల పరిషత్ సమావేశంలో నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న ఎంపీటీసీలు

తీర్మానం చేసినా పట్టించుకోరా?

- మద్యం, బెల్ట్ షాపులపై చర్యలేవి
- చిగురుమామిడి మండల పరిషత్‌లో సభ్యుల నిరసన
- ఎంపీపీ హామీతో విరమణ

చిగురుమామిడి, మార్చి 16 : బెల్ట్ షాపులు, మద్యంషాపులపై చర్యలు తీసుకోవాలని గత మండల పరిషత్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంపై నిరసిస్తూ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం ఆధ్వర్యంలో శనివారం సభ్యులు సమావేశ మందిరంలో నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం, అందె స్వప్న, మెడబోయిన తిరుపతి, ఏలేటి రవీందర్ రెడ్డి, పెసరి జమున, మంకు స్వప్న, కోఆప్షన్ సభ్యుడు మక్బుల్ పాషా మాట్లాడుతూ, గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని, కొన్ని రోడ్ల పక్కనే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం షాపులు, దుర్గ పౌల్ట్రీ ఫామ్‌పై తీర్మానాలు చేసినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ ఏఈవోలు రైతు వేదికలో రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదని, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. స్నేహిత కార్యక్రమానికి సంబంధించి అంగన్‌వాడీ, విద్యాశాఖ స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు.

అధికారుల్లో మార్పు రావాలి : ఎంపీపీ

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు మండల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి తీర్మానాలు చేస్తే వాటిపై అధికారులు ఆరు నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎంపీపీ కొత్త వినీత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశానికి సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో భాషం మధుసూదన్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, సూపరింటెండెంట్ ఖాజా మొహినొద్దీన్, మండల అధికారులు రంజిత్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వినయ్ సాయి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

వీణవంక, మార్చి 16: ఘన్ముక్ల గ్రామంలో శనివారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కస్టడీలో తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్

రాంనగర్, మార్చి 16: నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణకు పాల్పడ్డ కేసులో అరెస్ట్ అయిన తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను విచారణ కోసం రూరల్ పోలీసులకు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతుల మేరకు శనివారం ఉదయం 10 నుంచి సోమవారం ఉదయం 10 గంటల వరకు విచారిస్తామని కరీంనగర్ రూరల్ ఠాణా ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శ్రీనివాస్ ఇల్లు, గెస్ట్‌హౌస్‌లో సోదాలు నిర్వహించి కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

మహిళా డిగ్రీ కాలేజీలో వీడ్కోలు వేడుక

కరీంనగర్ రూరల్, మార్చి 16: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు, ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌యూ కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డీ హరికాంత్, కాలేజీ ప్రిన్సిపాల్ జీ సమత హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుష్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే లావణ్య, లైబ్రేరియన్ కే మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, మార్చి 16: కరెంట్ వైర్ల కింద చెట్ల కొమ్మల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టౌన్–2 ఏడీఈ సుధీర్‌కుమార్ తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎన్టీఆర్ విగ్రహం, హనుమాన్ నగర్, శ్రద్ధ ఇన్ లైన్, ఉజ్వల పార్కు ఏరియాల్లో కరెంట్ ఉండదని వెల్లడించారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

కమాన్‌చౌరస్తా, మార్చి 16 : కరీంనగర్ అల్ఫోర్స్ ఈ–టెక్నో విద్యార్థులు ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపారని చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కే హవిష్ తేజ్, ఏ విహాన్ కృష్ణ, జీ జోయల్ డేవిస్, బీ కార్తికేయ, సీహెచ్ దుర్గేట్టి, శివస్మరణ్‌రెడ్డి, టీ అమిత, విక్రమ్, ఏ గౌతమి, హర్ష అమిరిశెట్టి, అక్షిత, బీ ఆకృతి బంగారు పతకాలు సాధించారని వెల్లడించారు.

అన్ని డివిజన్ల అభివృద్ధిపై దృష్టి

త్వరలోనే డిజిటల్ డోర్ నంబర్ సిస్టం • మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 16: నగరంలోని అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తామని కరీంనగర్ మేయర్ సునీల్‌రావు పేర్కొన్నారు. ఇండ్ల చిరునామాలను సులువుగా తెలుసుకొనేందుకు త్వరలోనే డిజిటల్ డోర్ నంబర్ సిస్టంను అమల్లోకి తెస్తామని ప్రకటించారు. శనివారం 12, 53వ డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలోగా అన్ని అభివృద్ధి పనులను పనులను పూర్తి చేస్తామని చెప్పారు. నిత్యం నీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగర సుందరీకరణకు విరివిగా నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. వరద నీటి సమస్య పరిష్కారానికి అతిపెద్ద వాటర్ డ్రైనేజీ నిర్మించామన్నారు. కార్పొరేటర్లు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ కార్పొరేటర్లు తోట రాములు, తుల శ్రీదేవి చంద్రమౌళి ఉన్నారు.

రెనే హాస్పిటల్లో ఐవీఎఫ్ లక్కీ డ్రా

- హాజరైన మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ

ఉచిత ఐవీఎఫ్ క్యాంపునకు సంబంధించి లక్కీ డ్రా తీస్తున్న మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ

విద్యానగర్, మార్చి 16: శ్రీలక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్, రజిని ఫర్టిలిటీ సెంటర్ కరీంనగర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఐవీఎఫ్ క్యాంపునకు సంబంధించి లక్కీ డ్రాను శనివారం కరీంనగర్ రెనే హాస్పిటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ యూట్యూబ్ సెలబ్రిటీ, మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ హాజరై 10 మంది దంపతులకు ఎంపిక చేశారు. హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి హాజరై మాట్లాడారు. ప్రస్తుతం అనేక మంది దంపతులు సంతానలేమితో బాధపడుతున్నారని చెప్పారు. ఆరోగ్యకర మైన అలవాట్లు, నిత్య వ్యాయామంతో ఈ సమస్యను అధిగమించవచ్చన్నారు. ఏటా తన తల్లి లక్ష్మి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీనియర్ ఐవీఎఫ్ వైద్యురాలు డాక్టర్ బంగారి రజినీ ప్రియదర్శిని మాట్లాడుతూ, సంతానలేమికి దంపతుల్లో ఇద్దరి ప్రమేయం ఉంటుందని, కేవలం స్త్రీలను మాత్రమే బాధ్యులను చేయడం సరికాదన్నారు. సంతానలేమి సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ మాట్లాడుతూ, పిల్లలు కాని దంపతులు మూఢ నమ్మకాల జోలికి పోకుండా వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రాచారి, జనరల్ మేనేజర్ అరవిందరావు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్

కలెక్టరేట్, మార్చి 16: జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం రాత్రి స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్, చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లు వెంటనే తొలగించాలని ఆదేశించారు. వీసీలో సీపీ అభిషేక్ మహంతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏసీపీ విజయ్‌కుమార్ ఉన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

శంకరపట్నం/గన్నేరువరం, మార్చి 16: సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా జీవించవచ్చని ఏసీడీపీవో అరవింద తెలిపారు. శనివారం కాచాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, పంచాయతీ కార్యదర్శి జమున, అంగన్‌వాడీ టీచర్లు శారద, కరుణ, స్వరూప, జీవసాధన, ప్రత్యేకాధికారి, తల్లులు పాల్గొన్నారు. అలాగే గన్నేరువరం మండలం పారువెల్ల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్